మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 37 | మంగళవారం | 08 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## హత్య కేసులో నిందితుల..అరెస్ట్



3లో..

# చీట్టీలు





- చిట్టీల..పేరుతో యధేచ్ఛగాకొనసాగుతోన్న ప్రైవేటు.. దందాలు
- రూ.5 ల నుంచి రూ.20 ల వరకు...వడ్డీ వ్యాపారులదే ఇష్టారాజ్యం
- ప్రభుత్వ ఖజానాకు కన్నం
- రెచ్చిపోతోన్న వసూల్ రాజాలు
- రూ.కోట్ల మేర.. చితికిపోతోన్న... సామాన్య,మధ్యతరగతి వర్గాలు
- అరికట్టేదెవ్వరు..?

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) :

"..ప్రైవేటు సంస్థలో ఉద్యోగి అయిన రామాంజనేయులు అనే.. ఓ. ఉద్యోగి.. ఓ ప్రైవేటు చీటీల నిర్వా హకుడి వద్ద రూ.2 లక్షల చీటీ వేశారు. తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం మూడో నెలలోనే రూ.1.10 లక్షలకు చీటీ పాటి, సొమ్ము తీసుకున్నారు. ప్రైవేటు ఉద్యోగి కావడంతో దాదాపుగా ఓ 6 నెలలు అడపా,దడపా నిర్ణీత సమయంలో కంతు చెల్లించలేని సందర్భంలో ప్రతి నెలా రూ.500 లు అదనంగా చెల్లించి, తన పరువు నిలుపుకున్నారు. "

"నందకిషోర్ అనే ఓ ప్రైవేటు ఉద్యోగి తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం రూ.50 వేల చీటీలో సభ్యుడిగా చేరారు. అయితే2 నెలలైనా గడవక ముందే తనకో సమస్య రావడంతో తనకు ఆర్థిక ఇబ్బందులున్నాయని చీటీ నిర్వాహకుడికి చెప్పారు. ఎలాగైనా తానే ఈ నెల చీటీ పాడుకుంటానని నిర్వాహకుడికి సమాచారమిచ్చారు. ఇక..వేరే చెప్పేదే ముంది..? చీటీలో సభ్యులు రాకపోయినా అతని అవసరాన్ని సొమ్ము చేసుకుని, కేవలం ఫోన్లలోనే..పాట పెంచుతూ...అతని ఆర్థిక అవసరాన్ని తతిమ్మా చీటీ సభ్యులు వాడుకుని, సొమ్ము చేసుకున్నారు. దీంతో పాపం..ఆ చీటీదారుడికి రూ.50 వేల చీటీలో కేవలం రూ.21 వేలే..చేతికొచ్చింది..."

"ప్రైవేటు చీటీలు,వడ్డీలన్నవి ఎవ్వరైనా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం వినియోగించుకుంటుంటారు. అయితే నగరంలోని ఓ ప్రైవేటు చీటీ నిర్వాహకుడు చీటీ పాట పాడినా వచ్చిన సొమ్మును సకాలంలో అందజేయక చీటీదారులకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అధిక

2 లో..





## భయపెడుతున్న నిఫా వైరస్

- మళ్లీ కలకలం సృష్టిస్తోన్న నిఫా వైరస్
- వైరస్ వ్యాప్తి మీద మరింత నిఘా పెంచాలని ఆదేశాలు

మన గళం డెస్క్ : కేరళలో నిఫా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. ప్రమాదకర వైరస్ అక్కడి ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. నిఫా వైరస్ సోకి ఈ నెల 1వ తేదీన కోజీకోడ్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక వ్యక్తి మరణించారు. పాలక్కాడ్ ప్రాంతానికి చెందిన 39 సంవత్సరాల మహిళకు కూడా ఈ వైరస్ సోకింది. వైద్య పరీక్షల సమయంలో నిఫా లక్షణాలు కనిపించడంతో ఆమె నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. అక్కడి ప్రయోగశాలలో వీటిని పరీక్షించగా నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో వైరస్ వ్యాప్తి మీద మరింత నిఘా పెంచాలని

2 లో..



## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

- ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెస్తున్న వైఎస్ జగన్
- మంత్రి కె. అచ్చెన్నాయుడు

మన గళం, అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె.

2 లో..

## కేవలం రూ.100తో భూముల రిజిస్ట్రేషన్



మన గళం, అమరావతి : ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందు లోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా

2 లో..

## సైనిక శక్తిలో భారత్



మన గళం, న్యూఢిల్లీ : ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోనే కాదు.. సైనిక శక్తిలోనూ అగ్రరాజ్యాల సరసన నిలిచేందుకు భారత్ నిరంతరం ప్రయత్నిస్తోంది. భారత్‌తో సరిహద్దులు పంచుకుంటూ శత్రువైఖరిని ప్రదర్శిస్తున్న చైనా, పాకిస్తాన్ దేశాలు ఇప్పటికే 5వ తరం యుద్ధ విమానాలను కలిగి ఉండగా.. భారత్ 4.5 జనరేషన్ యుద్ధ విమానమైనా రఫేల్‌ను సమకూర్చుకోడానికి చాలా వ్యయ,ప్రయాసలకు గురికావాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో భారత్ సైతం 5వ తరం ఫైటర్ జెట్లను సమకూర్చుకోవడమే కాదు.. వాటిని భారత్‌లోనే తయారు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ

2 లో..

## వల్లభనేని వంశీకి అస్వస్థత



మన గళం, విశాఖపట్నం : వైసీపీ నేత, గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి

2 లో..

## బాబోయ్ అద్దెలు

- కర్నూలు నగరంలో ఇళ్ల అద్దెలకు రెక్కలు
- మధ్యతరగతి వర్గాలకు.... అదనపు భారాలు
- స్పందించేవారెవ్వరు..?



మన గళం కర్నూలు : కర్నూలు నగరంలో ఇంటి అద్దెలు అవసరార్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తి స్తున్నాయి. రోజురోజుకూ కొండవీటి చేంతాడులా... పెరిగిపోతూ... కాశాన్నంటుతున్నాయి. గత కొద్ది కాలంలోనే అద్దె రేట్లు గణనీయంగా పెరగడం వల్ల సామాన్య ప్రజల జీవితం ఇబ్బందులు పాలవు తోంది. పూర్వంలో కొంత స్థిరంగా ఉండిన అద్దెలు, ఇప్పు డు సాధారణ వేతనాలు పొందే కుటుం బాల ఆర్థిక సామర్థ్యానికి మించి పోతు న్నాయి. కార్పొరేట్ సంస్థలు ఇక్కడ లేకపోయినా హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాల తరహాలో కర్నూలులో అద్దెలు ఉండడం శోచనీయం.

**మధ్యతరగతి కుటుంబాల కష్టాలు :** కొవిడ్ తర్వాత తిరిగి ఏర్పడిన నివాస అవసరాలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థుల సంఖ్య

2 లో..



## అందుకే విద్యాశాఖ తీసుకున్నా

మన గళం, అమరావతి : 2019 ఎన్నికల్లో మంగళగిరిలో ఎదురైన ఓటమి తనలో తీవ్రమైన కసిని, పట్టుదలను పెంచిందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ ఓటమి నుంచే పాఠాలు నేర్చుకుని ఐదేళ్ల పాటు కష్టపడినందుకే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీతో ప్రజలు తనను గెలిపించారని ఆయన భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. నెల్లూరులో చారిత్రక వీఆర్ మోడల్ పాఠశాలను సోమవారం ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

2 లో..

# 'ఛీ'టీలు

వడ్డీలకు ఇచ్చి, తన జేబును నింపుకుంటూ, చీటీదారులను కష్టాల పాల్జేస్తున్నారు. ఈ క్రమంలో చీటీదారుల ఆశలకు, అవసరాలకు మాత్రం గండిపడింది..."

"...నగరంలోని ఓ వడ్డీ వ్యాపారి....తన వద్దకొచ్చిన ఓ మధ్య తరగతి వ్యక్తికి.. రూ. 2 లక్షలు...వడ్డీకిచ్చాడు. అందుకు గాను ష్యూరిటీగా ఆ వ్యక్తి కున్న రెండు సెంట్ల స్థలాన్ని తన పేర మార్ట్ గేజ్ చేయించుకున్నాడు. అంతే..కాదు..బ్లాంక్ చెక్ తో పాటు, ప్రామిసరి నోట్ ను సైతం తీసుకున్నాడు. పరిస్థితులు అనుకూలించక...సదరు అప్పు తీసుకున్న వ్యక్తి...రెండు నెలల పాటు...వడ్డీ సక్రమంగా చెల్లించలేక పోయాడు. అంతే...ఆ వడ్డీ వ్యాపారి...అగ్గి మీద గుగ్గిలమై...ఆ రెండు నెలల వడ్డీ మొత్తానికి...మళ్లీ వడ్డీ వేసి, ముక్కు పిండి వసూలు చేసి, తన జేబులు నింపుకున్నాడు..."

"...జిల్లా కేందంలో ఉన్న ఓ వడ్డీ వ్యాపారి...చీటీలు వేస్తూ, వడ్డీలకు ఇస్తూ, ప్రజల్లో మంచి పేరును సంపాదించాడు. కోంత కాలం దాకా ఠంచనుగా ఇవ్వడం, వసూలు చేయడం జరిగింది. అయితే..అతన్ని నమ్మి వందలు, వేల సంఖ్యలో అప్పుదారులు పెద్ద ఎత్తున తాము దాచుకున్న సొమ్మును అతనికి అందించారు. అంతే...ఇంక వేరే చెప్పేదేముందీ..? రాత్రికి, రాత్రి ప్రజల సొమ్ముతో అతను పరరయ్యాడు. అతన్ని నమ్మిన బాధితులు లబో,దిబోమంటూ...గుండెలు బాదుకున్నారు..."

ఇలా...చెప్పుకుంటూ...పోతే...ఒక్కటా..?? రెండా..? కోకొల్లలు...కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఈ దుస్థితి పెద్ద ఎత్తున కానవస్తోంది. బడుగు,బలహీన వర్గాలు... బక్కచిక్కిపోతున్నాయి.. సామాన్య,,మధ్యతరగతి వర్గాల ఆశలు.. అడుగంటిపోతున్నాయి.. ప్రత్యేకించి కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో పరిస్థితి..అధ్వానంగా, చెప్పాలంటే... పూర్తి దయనీయంగా మారింది. ప్రైవేటు వ్యాపారుల స్వార్థం...పలువురి పాలిట శాపంగా..పరిణమించింది. ముఖ్యంగా.. చీటీల పేరుతో కొందరు అక్రమార్కులు యధేచ్ఛగా..ప్రైవేటు దంధాలు... కొనసాగిస్తున్నారు. ఆర్థిక అవసరాలన్నవి...ఎవ్వరికీ చెప్పి రావన్నది..వాస్తవమే. ఎవరికి, ఏ క్షణంలో ఏ కష్టమొస్తుందో, మరే..అవస్థలే ఎదురవుతాయో...ఖచ్చితంగా చెప్పజాలని దుస్థితిని ఈ చీటీల నిర్వాహకులు,వడ్డీ వ్యాపారులు..సొమ్ము చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాల్లోని వ్యవసాయ మార్కెట్ యార్డులు,కూరగాయల మార్కెట్లలో ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రైవేటు చిట్ ఫండ్లు ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఖజానాకు నిర్ణీత రుసుం చెల్లిస్తుంటాయి. అయితే..ప్రైవేటు వడ్డీ వ్యాపారులు,చీటీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అధిక వడ్డీలు వసూలు చేస్తూ, తమ జేబులు నింపుకుంటున్నారు. కొందరు చీటీల నిర్వాహకులు రూ.వేలు,లక్షల్లో చీటీలు వేస్తూ కమీషన్లు దండుకుంటూ,రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. నెలలు,ఏళ్ల తరబడి చీటీలు నిర్వహిస్తున్న వారిని చూసి, దిగువ మధ్య తరగతి వర్గాలు తాము కలో, గంజో తాగుతూ, తినీ, తినకా దాచుకున్న సొమ్మును చీటీల నిర్వాహకులకు అందజేస్తుంటే..పలువురు చీటీల నిర్వాహకులు...హఠాత్తుగా చాప చుట్టి, చంకన పెట్టుకుని, చెప్పా, చేయక..పరారవుతున్నారు. ఇంకొందరు అమాయకుల సొమ్మును అమాంతం తమ సొంతం చేసుకుని, ఐ.పి.లు పెట్టి, ప్రజల జీవితాలతో ఆటాడుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు..కోకొల్లలు...గా ఉమ్మడి జిల్లాల్లో జరుగుతున్నాయి. ముఖ్యంగా రైతుబజార్లు, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈ తంతు యధేచ్ఛగా కొనసాగుతోంది. డైలీ,వీక్లీ,మంత్లీల పేరిట ఈ చీటీల నిర్వాహకులు,వడ్డీ వ్యాపారులు కమీషన్ ఏజెంట్లను నియమించుకుని మరీ, ఈ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. కూరగాయల వ్యాపారులకు ఉదయం కూరగాయలు కొనుగోలు చేసేందుకు ఉదయం 7 గంటలకు రూ.100 ఇస్తే, సాయంత్రం ఆ రూ.100కు అదనంగా రూ.20 వడ్డీ కలిపి మొత్తం రూ.120 వసూలు చేస్తున్నారు. అంటే కేవలం 12 గంటలైనా గడవక ముందే రూ.20 ల దాకా సంపాదిస్తున్నారు. అంటే...ఏ తీరుగ ఈ వ్యాపారాలు సాగుతున్నాయో...ఎవ్వరికైనా...ఇట్టే అవగతమవుతుంది. ఇక డైలీ ఫైనాన్స్ అంటూ...రూ.1000లను వడ్డీ వ్యాపారులనుంచి చిరు వ్యాపారులు తీసుకుంటే...ఆ రూ.1000లో కేవలం రూ.100 ముందస్తుగనే పట్టుకుని, రూ.900లను అవసరార్థులకు అందజేస్తున్నారు. మళ్లీ ప్రతి రోజూ రూ.100 చొప్పున పది రోజుల పాటు అప్పు తీసుకున్న బాధితుడి నుంచి కలెక్షన్ల పేరిట వసూలు చేస్తున్నారు. అంటే..ఈ ఆర్థిక వ్యవహారంలో సదరు వడ్డీ వ్యాపారికి రూ.200ల లాభం చేకూరుతోంది. ఇలా...కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో వందల సంఖ్యలో చీటీల నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు యధేచ్ఛగా అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారు. అయితే...ఈ ఆర్థిక అవకతవకలపై చట్టానికి మాత్రం ఫిర్యాదు చేసేందుకు బాధితులు జంకుతున్నారు. అసలు ఫిర్యాదులే తమ వద్దకు రాని నేపథ్యంలో చట్టపరంగా తామేం చేయగలమని పోలీసులంటున్నారు. పోనీ న్యాయస్థానాలను ఆశ్రయిద్దామంటే...తాము చెల్లించిన మొత్తాలకు ఎలాంటి, సరైన ప్రతాలు, ఆధారాలు లేని క్రమంలో బాధితులు ఏం పాలుబోని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడిపోతున్నారు. అయితే...ఇదే వడ్డీలు,చీటీల విషయంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష స్పందించారు. రూ.2 ల కన్నా ఎవ్వరైనా ఎక్కువ వడ్డీకి ఇచ్చినా వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అలాగే వారిని వెంటనే రిమాండ్ కు తరలిస్తామని ఇటీవల హెచ్చరించారు. మరి ..మన కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ప్రజాప్రతినిధులు కావొచ్చు,, అటు అధికార యంత్రాంగం కావచ్చు....కనీసం ఇప్పటిదాకా స్పందించక పోవడం శోచనీయం. .మరి..ఈ దుస్థితి ఎన్నటికి మారేనో...? అసలు ఈ వ్యవహారంలో ఎవరేం చేయగలరో... కాలమే...నిర్ణయించాలి.

# భయపెడుతున్న నిఫా వైరస్

రాష్ట్ర వ్యాప్తంగా వైద్యాధికారులకు ఆదేశించారు కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్. ప్రస్తుత పరిస్థితులు, వైరస్ వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని కొన్ని గైడ్‌లైన్స్‌లు విడుదల చేసింది రాష్ట్ర సర్కారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

**- లక్షణాలు కనిపిస్తే..**

వైరస్ సోకిన వాళ్లు తప్పనిసరిగా క్వారంటైన్ నిబంధనల్ని పాటించాలని కోరింది కేరళ ప్రభుత్వం. ఎప్పటికప్పుడు చేతుల్ని శానిటైజర్లతో శుభ్రం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఒకవేళ జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి లాంటి లక్షణాలు వచ్చినా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తినా వెంటనే హెల్త్ వర్కర్స్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. నిఫా వైరస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, రాష్ట్రంలో 425 మందిపై నిఘా ఉంచామని ఆమె తెలిపింది. వీరిలో 228 మంది మలప్పురం, 110 మంది పాలక్కడ్, 87 మంది కోజికోడ్ జిల్లాకు చెందిన వారు ఉన్నారని వీణా జార్జ్ వెల్లడించారు.

**- మాస్కులు తప్పనిసరి..**

ప్రభుత్వ నిఘాలో ఉన్నవారిలో 12 మంది రోగులకు మలప్పురంలో చికిత్స అందుతోందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ తెలిపారు. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. వీళ్లను ఐసీయూలో ఉంచి ట్రీట్‌మెంట్ అందిస్తున్నామని పేర్కొన్నారు. కోజికోడ్ నుంచి 87 మంది హెల్త్ వర్కర్స్, పాలక్కడ్‌కు చెందిన 61 మంది హెల్త్ వర్కర్స్‌పై నిఘా ఉంచామని తెలిపారు వీణా జార్జ్. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అన్ని 108 అంబులెన్స్‌లను అలర్ట్ మోడ్‌లో పెట్టామని చెప్పుకొచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వైరస్ కంటెయిన్‌మెంట్ జోన్‌లో గుంపులు గుంపులుగా తిరగడం లాంటివి చేయొద్దన్నారు. ప్రయాణాల సమయంలో ఎన్95 మాస్కులు తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు.

# సైనిక శక్తిలో భారత్

మొదటిపేజీ తరువాయి క్రమంలో భారత వాయుసేనకు మరింత బలాన్ని చేకూర్చేలా, భారత్ -రష్యా మధ్య కీలకమైన రక్షణ ఒప్పందానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగా రష్యా, భారత్‌కు ఆధునిక యుద్ధ విమానాలను అందించేందుకు ముందుకొచ్చింది. వాటిలో -57% ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్‌ను భారత్‌లోనే తయారుచేసేందుకు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనుండగా, -35వీ అనే 4.5 తరం ఎయిర్ సుపీరియారిటీ అత్యాధునిక యుద్ధవిమానాలను వెంటనే పంపించేందుకు రష్యా సిద్ధంగా ఉంది. రష్యా ప్రభుత్వ రంగ సంస్థ, విమాన తయారీ దిగ్గజం ఈ ప్రతిపాదనను ఇటీవల భారత ప్రభుత్వానికి అందించాయి. ఇందులో (5వ తరం స్టెల్త్ యుద్ధవిమానం) పూర్తి టెక్నాలజీని భారత్‌కు బదిలీ చేయనున్నారు. ఈ విమానాల తయారీ (హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్) నాసిక్ ప్లాంట్‌లో జరగనుంది. ఇదే ప్లాంట్ ఇప్పటికే 220 కంటే ఎక్కువ యుద్ధవిమానాలను తయారు చేసింది. మొదట 20-30 జెట్లను రష్యాలోనే తయారు చేసి భారత్‌కు అందజేసిన అనంతరం.. 3-4 సంవత్సరాల్లో భారత్‌లో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియ ద్వారా 2030 నాటికి 60-70 కొత్త స్టెల్త్ ఫైటర్లు భారత వాయుసేనలో చేరే అవకాశం ఉంది. అవసరాలకు అనుగుణంగా మల్టీ- రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ టెండర్ లో భాగంగా మొత్తం 114 ఫైటర్ జెట్లను రష్యా నేరుగా సరఫరా చేయనుంది. ఇప్పటికే భారత వాయుసేన వద్ద ఉన్నతో పోల్చితే.. లో దాదాపు 70-80% సాంకేతిక సామాన్యత ఉంటుంది. దీంతో పైలట్లకు, గ్రౌండ్ సిబ్బందికి పెద్దగా అదనపు శిక్షణ అవసరం ఉండదు.

# అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నా రంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు



నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు.

# కేవలం రూ.100తో భూముల రిజిస్ట్రేషన్

ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలుగా చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే.. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో పని చేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్రపు ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

**- సీఎంచంద్రబాబు సమీక్ష..**

ఇక రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాలు నమోదు ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఆ వెంటనే ఈ పాస్ బుక్ జారీ అవుతుంది. ఆ క్రమంలో వారసుల వద్ద నుంచి ఈ కేవైసీ సైతం తీసుకుంటారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. అందుకోసం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. అందుకోసం రెండు, మూడు మాసాల సమయం పట్టనుందని తెలుస్తోంది.

# బాబోయ్ అద్దెలు

పెరగడం వంటి అంశాలు అద్దెల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఇదే అవకాశంగా భావించిన కొంతమంది ఇంటి యజమానులు ఒక్కసారిగా అద్దెను పెద్ద మొత్తంలో పెంచుతున్నారు. ఇల్లు వెతుకుతూ ఉన్న కుటుంబాలు ఈ పరిస్థితుల వల్ల ఆందోళన చెందుతున్నాయి. "ఇంట్లో జీతం అంతా అద్దెకు పోతుంది. పిల్లల చదువు, కరెంటు బిల్లులు కట్టి ఏం మిగులుతుందో అర్థం కావడం లేదు" అని ఒక గృహిణి వేదన వ్యక్తం చేశారు. అద్దె సమస్యను పట్టించుకుని సాధ్యమైనంత త్వరగా నియంత్రణ చట్టం తీసుకురావాలని. ఇలా చేస్తేనే సాధారణ వర్గాల జీవితంలో కొంత ఊరట లభిస్తుందని ప్రజలు కోరుకుంటున్నారు.

**సమస్యకు...కారణాలు :**

**-అద్దె నియంత్రణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి**

**-అద్దె వసూలుపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**

**-అవసరమైతే కొత్త చట్టం రూపొందించి అద్దెల పెరుగుదలపై నియంత్రణ వహించాలి**

# వల్లభనేని వంశీకి అస్వస్థత



చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వంశీకి శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది తలెత్తడంతో, కుటుంబ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న వెంటనే వైద్యులు ఆయనకు అత్యవసర సేవలు అందించారు. ప్రస్తుతం వల్లభనేని వంశీ ఆరోగ్యాన్ని ఓ ప్రత్యేక వైద్య బృందం నిశితంగా పర్యవేక్షిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నప్పటికీ, మరికొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స అందించాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో కోలుకునే వరకు ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉండనున్నారని సమాచారం.

# అందుకే విద్యాశాఖ తీసుకున్నా

హాజరైన లోకేశ్ మాట్లాడుతూ, సవాళ్లను స్వీకరించడం తనకు ఇష్టమని, అందుకే ఎంతో కష్టమైన శాఖ అని తెలిసినా విద్యాశాఖ బాధ్యతలను కోరి మరీ తీసుకున్నానని తెలిపారు. "చాలా మంది సీనియర్లు, జూనియర్లు ఇది కఠినమైన శాఖ, నీకెందుకు అని అడిగారు. కానీ విద్యావ్యవస్థను మార్చగలిగితే ఏ శాఖనైనా మార్చవచ్చనే నమ్మకంతోనే ఈ బాధ్యత చేపట్టా. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నా," అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగులతో పాటు ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ప్రవేశపెట్టడం వెనుక ఉన్న ఆసక్తికర విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. "గతంలో ఒక పాఠశాల సందర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు విద్యార్థులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఆ అన్నం బాగాలేదని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆయన వెంటనే ఆదేశించారు. ఆయన సూచన మేరకే ఈ మార్పు తీసుకొచ్చాం," అని వివరించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఏటా జులై 10, డిసెంబర్ నెలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి ముందు లోకేశ్ పాఠశాలలోని తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. వారితో కలిసి క్రికెట్, వాలీబాల్ ఆడి ఉత్సాహపరిచారు. మూతబడిన ఈ పాఠశాలను పునఃప్రారంభించడానికి విశేష కృషి చేసిన మంత్రి నారాయణను ఆయన అభినందించారు.



# హత్య కేసులో నిందితుల..అరెస్ట్



మన గళం,కర్నూలు క్రైం : సూదిరెడ్డి పల్లె గ్రామములో 01.07.2025 వ తేదీన రాత్రి సుమారు 7.45 నిమిషాలకు కురువ శేషన్న అనే వ్యక్తి తనకూతురు శకుంతల ఇంటిలోని బెడ్ రూమ్ లో పడుకొని ఉండగా, అదే గ్రామానికి చెందిన పరుశురాముడు,అతని మిగిలిన ముగ్గురు అన్నతమ్ములు కలిసి పడుకున్న ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఫిర్యాదిదారు తండ్రి పడుకొని ఉండగా, అతని పై దాడి చేయగా, ఆ దాడిలో అతడు చనిపోగా, అతని యొక్క కుడి కాలును (మోకాలు క్రింది భాగామును) వేరు చేసి బైక్ లో తీసుకొని వెళ్లారని చనిపోయిన శేషన్న కూతురు శకుంతల ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ముద్దాయిల కోసం కర్నూల్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో, తాలూకా సి.ఐ. శ్రీధర్,ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి , సిబ్బందిని బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టారు. తదుపరి రాబడిన సమాచారం మేరకు తాలూకా సి.ఐ. 06.07.2025 వ తేదీన సాయంత్రం 5.00 గంటల కాలమప్పుడు వెంగన్న బావి దగ్గర లో గల శివాలయం వెనుక వైపు 1.కురువ పరుశరాముడు, వయస్సు 29 సంరాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా.,2. కురువ విజయ కుమార్ ఏ కుమార్, వయస్సు 34సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-2, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం ,జిల్లా, 3. మూడవ వాడు తన పేరు కురువ గోవిందు ఏ చౌదరి, వయస్సు 37సంరాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 2-105, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం , జిల్లా.4. కురువ బీసన్న, వయస్సు 49 సం రాలు తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-1, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం,జిల్లా. అను పై తెలిపిన ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన కత్తులను, మోటార్ సైకల్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసులను సత్వరం ఛేదించిన కర్నూలు సబ్ డివిజన్ డి. ఎస్.పి. జె. బాబు ప్రసాద్ ని, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ :ప్రజల సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు.. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 22, పత్తికొండ ఆర్డీఓ వద్ద 19, కర్నూలు ఆర్డీఓ వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని




మనగళం, కర్నూలుసిటీ: జూలై 9 న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సోమవారం సి.ఐ.టి.యు., ఏ.ఐ.టి.యు.సి., ఐ.ఎఫ్.టి.యు. లో ఆధ్వర్యంలో నాయకులు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సి క్యాంప్ నందు స్కూటర్ ర్యాలీ ని సి.ఐ.టి.యు.జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ,ఎ.ఐ.టి.యు.సి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప ప్రారంభించడం జరిగింది. కలెక్ట ర్ ఆఫీస్,రాజ్ విహార్.ఆర్.ఎస్.రో డ్డు,స్టేట్ బ్యాంక్ సెంటర్ మీదుగా కొండారెడ్డి బురుజు అంబేద్కర్ వి గ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సంద ర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, ఏ.ఐ. టీ.యు.సి నగర కార్యదర్శి,చంద్రశే ఖర్,సి.ఐ.టి.యు.నగర కార్యద ర్శులు సాయిబాబా,విజయ్,ఆటో యూనియన్ నాయకులు కె.ప్రభా కర్,కిట్టు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వర్గాన్ని యథేచ్ఛగా దో చుకోవడానికి శతాబ్ద సంవత్సరా ల క్రితం పోరాడి సాధించుకున్న కా ర్మిక చట్టాలను హక్కులను మా ర్పు చేశారని ఆరోపించారు. కార్యక్రమం లో నాయకులు వెంకటేశు లు,అంజి, నరసిం హులు,అబ్దుల్లా తదితరులు పా ల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మొహరం.



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణము లో సోమవారంతో మొహరం వేడుకలు ముగిసినవి. అవుకు పట్టణంలో 11 పీర్ల చావిడియందు కొలివితీరిన పిర్లు అన్ని స్థానిక సెంటర్ దగ్గరకి వచ్చి అన్ని పీర్లను సెంటర్ నుండి మార్కెట్ విధి,బస్ స్టాండ్ మీదుగా ఊరేగించుకుంటూ తీసుకువెళ్లి స్థానిక రిజర్వాయర్ సమీపాన పీర్లను నిష్క్రమింప చేశారు. మొహరం సందర్భంగా భక్తులు వివిధ రకాల వేషధారణ ధరించి తమ తమ కోరికలను తీర్చుకున్నారు. ప్రజలు భారీ సంఖ్యలో పీర్ల చావిడి వద్దకు వెళ్లి అటు నుండి సెంటర్ కి చేరుకొని మొహరం ముగింపు వేడుకలను చూసి తరించారు. ఈ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజారెడ్డి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

# పుల్లగుమ్మి రైతులకు నష్టం కలిగించే ఐరన్ ఓర్ లీజును తక్షణమే రద్దు చేయాలి.




– ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ .

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామం రైతులు సుమారు 83 మంది తరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం చేస్తున్న భూములను సీతారామయ్యే అనే ఐరన్ ఓర్ యజమాని నుండి రైతుల భూములను కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బాధిత రైతులతో ధర్నా జరిగినది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి రామకృష్ణ మాట్లాడుతూ యాపర్లపాడు గ్రామంలో తరతరాల నుండి పేదలుగా ఉన్న పుల్లగుమ్మి గ్రామస్తులు ఒక ఎకరా ,అర్ధ ఎకరా రెండు ఎకరాలు భూమిని సాగు చేసుకుని పంటలు పండించుకుంటూ జీవనం సాగించుకుంటుండగా ప్రభుత్వము గుర్తించి అనేక సంవత్సరాల క్రితం పేద రైతులుగా ఉన్న వారికి పట్టాలు ప్రధానం చేసినది ఆ భూములలో బోరుబావులు బావులు తవ్వుకొని ఉన్న దాంట్లో పంటలు పండించుకుంటూ వారి పిల్లలను చదివించుకుంటూ జీవనము సాగిస్తున్నారు. పచ్చని పొలాలలో మైనింగ్ ఇచ్చేటప్పుడు అధికారులు కనీసం అక్కడున్న పరిస్థితులను పరిశీలించకుండా ఎవరు ప్రభావితం అయితారు అనేటువంటిది కూడా గమనించకుండా ప్రలోభాలకు గురై మైనింగ్ లీజు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . సీతారామయ్య ఐరన్ ఓర్ గని లీజుకు తీసుకొని పనులు ప్రారంభించాడు గనుల దగ్గరికి పోవడానికి పెద్ద పెద్ద టిప్పర్లు రైతుల భూములలో పోవడం వలన పంటలన్నీ దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలానే కొనసాగితే రైతులకు వేరే పనులు లేక భూములు పండక చావే శరణ్యము అవుతుంది కాబట్టి గౌరవ కలెక్టర్ కఠినమైన చర్యలు తీసుకొని సీతారామయ్యకు కేటాయించిన ఐరన్ ఓరు గనుల లీజును రద్దు పరిచి రైతులకు న్యాయం చేయాలని కోరారు ధర్నా అనంతరం రైతులతో కలిసి కలెక్టర్ రంజిత్ భాషకు విజ్ఞాపన పత్రం అందజేశారు ఆయన క్షుణ్ణంగా చదువుకొని వెంటనే స్పందిస్తూ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైండ్స్ అండ్ జువాలజీని పిలిచి వెంటనే దీని మీద సర్వే నిర్వహించి రిపోర్టు ఇవ్వాలనిరైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం చేశారు సదరు డిప్యూటీ డైరెక్టర్ మైండ్స్ అండ్ జువాలజీ ఒక వారం లోపల గ్రామానికి వచ్చి రైతుల పొలాలు చూసి రైతులకు న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు అన్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటే పుల్లగుమ్మి రైతులతో పాటు అనేకమందిని రైతులను ఇతర ప్రజా సంఘాల వారిని కూడా గట్టి పుల్లగుమ్మి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని రామకృష్ణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పుల్లగుమ్మి గ్రామానికి చెందిన మద్దిలేటి రంగస్వామి టి శ్రీనివాసులు పెద్ద లక్ష్మన్న రాముడు ఎల్లయ్య బోయ లక్ష్మన్న బోయ ఎర్రన్న గుంటి మద్దిలేటి ఆవుల నాగమద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 14న విద్యుత్ సౌదా ఎదుట ధర్నా



మన గళం, కర్నూలు కార్పొరేషన్: నగర పరిధిలోని ఇందిరా గాంధీ నగర్ లో సోమవారం సీపీఎం 43వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు స్మార్ట్ మీటర్ పెట్టడం వలన ప్రజలపై పడుతున్న బారాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు టి రాముడు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఒక యూనిట్ కరెంటు రూపాయికి ఇస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పైన కరెంటు చార్జీల భారం, ట్రూ కాప్ చార్జీల భారం వేసి బాదుడే బాదుడు చేస్తుందని వీధి వీధినా, గ్రామ గ్రామాన ప్రచారం చేశారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మాటను పక్కనపెట్టి ఈ సంవత్సర కాలంలో 20వేల కోట్ల రూపాయలు ట్రూఅప్ చార్జీల భారాన్ని ప్రజలపై వేశారనియ ఆరోపించారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 1750 కోట్ల రూపాయలు లంచం తీసుకుని అక్రమంగా షఖితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయకుండా అదాని ఆస్తులు పెంచేందుకు నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మలా మారి ప్రజలపై విద్యుత్ వారాలు మోపేందుకు స్మార్ట్ మీటర్లు పెట్టడం కోసం కూటమి ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజలందరూ ముక్తకంఠంతో మా ఇంట్లో స్మార్ట్ మీటర్ బాంబు పెట్టొద్దని నినదించాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సీపీఎం ఆధ్వర్యంలో బళ్లారి చౌరస్తా లో ఉన్న విద్యుత్ సౌదా ఎస్సీ కార్యాలయం ఎదుట జులై 14 వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం. భాస్కర్, ఆర్ మద్దిలేటి, యు. విజయ్ కుమార్, గోపాల్, టి. శ్రీనివాసులు, ఎస్ .చాంద్ బాషా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ముజఫర్ నగర్ లో: కర్నూలు నగర పరిధిలోని 32వ వార్డు ముజఫర్ నగర్ లో స్మార్ట్ మీటర్లు పెట్టకండి.. కరెంటు చార్జీల భారం వేయకండి అంటూ సీపీఎం నాయకులు ప్రచారం చేశారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యుడు కె సుధాకరప్ప, సుందరయ్య నగర్ కార్యదర్శి ఈ రామాంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడిపోతుంటే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల పైన భారాలు వేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె సురేష్, యస్ ముక్తి యార్, వి విజయకుమార్, జె శ్రీనివాసులు, టి రామనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ హైదర్ ఖాన్ నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి




మన గళం, కర్నూల్ సిటీ: నగరంలోని (48వవార్డు)అమీర్ హైదర్ ఖాన్ నగర్ లోని గుడిసె వాసులకు జీవో నెంబర్ 30 ప్రకారం పట్టాలు ఇవ్వాలని సీపీఎం ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి నిర్మల మాట్లాడుతూ అమీర్ హైదర్ ఖాన్ నగర్ లోని గుడిసె వాసులంతా నిరుపేదలన్నారు. రోజు పని చేసుకుంటే తప్ప పూట గడవని ప్రజలు గత 23 సంవత్సరాలుగా అక్కడే కాపురం ఉంటున్నారని,ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన వారికి పట్టాలు ఇవ్వడం లేదని వాపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మాట నిలుపుకోవడం కోసం జీవో నెంబర్ 30ని విడుదల చేశాడని, ఆ జీవో ప్రకారం అయినా గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు మాట్లాడుతూ గతంలో కర్నూల్ నగరానికి రెండుసార్లు వరదలు వస్తే ఆ కాలనీవాసులు చాలా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా వారు అక్కడ నుండి కదలకుండా మాకు ఇక్కడే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులకు పాలకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. కనీసం ఇప్పుడైనా జీవో నెంబర్ 30 ప్రకారం పేద ప్రజల గుడిసెలకు పట్టాలి ఇచ్చి వారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎండి షరీఫ్, కె రామకృష్ణ, డి అబ్దుల్ దేశాయ్, ఎం విజయ్, కాజా పాషా, మహబూబ్ బాషా, షానాజ్ ,బి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యమే అంటరానితనం కొనసాగడానికి కారణం




మనగళం, కర్నూలు కలెక్టరేట్: మొహరం అంటేనే త్యాగానికి గుర్తుగా కుల మతాలకతీతంగా గ్రామమంతా ఐక్యంగా జరుపుకునే పండుగని, అయితే అధికారుల నిర్లక్ష్యం మూలంగా కర్నూలు జిల్లాలో అంటరానితనం నేటికీ కొనసాగుతోందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి ఆనంద్ బాబు విమర్శించారు. మొహరం పర్వదినాన దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొహరంలో పీర్ల సావిడిచుట్టు అలాయి దులై అంటూ సావుసోని ఆడే సందర్భంగా అనేక చోట్ల దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. దళితుల డప్పు మోగకుండా కాలు కదిపే పరిస్థితి లేదని, కానీ దళితులు మాత్రం అందరితో కలిసి ఆడరాదనే అంటరానితనం నేటికీ కొనసాగుతుందన్నారు. పెద్ద కడుబూరు మండలం మురవని గ్రామంలో ఆరుపదుల వయసు దాటిన దళితుడైన చిందోలు వెంకట్రాముడు అలాయిగుండం దగ్గర తమను తాకాడని బీసీ సామాజిక వర్గానికి చెందిన యువకులు దాడిచేయడం అన్యాయమన్నారు. కుల దురహంకారానికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషను వారు కోరారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సుందర్రాజు, వీరేష్, బాబుజి పాల్గొన్నారు.

## ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి

– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




మన గళం, నంద్యాల కలెక్టరేట్: ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు వస్తున్నాయని, ఆర్డీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ అర్జీలపై తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాలని సూచించారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

వితంతు పింఛన్ మంజూరు చేయండి

1. మిడ్తూరు మండలం, మిడ్తూరు గ్రామానికి చెందిన టి.వెంకట లక్ష్మమ్మ తన భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయ్యిందని, తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు.

2. సర్వే నెం.779లో 3.15 సెంట్ల స్థలం కొనుగోలు చేశానని, డిజిటల్ లాక్ తొలగించగించేలని బనగానపల్లె మండలం, నందవరం గ్రామానికి చెందిన టంగుటూరి చిన్న సత్యనారాయణ రెడ్డి కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

3. తనకు ఇంజేడు గ్రామంలో 2.15 ఎకరాల పొలం ఉండగా, రీసర్వేలో అనంతరం ఇంకొక రైతు పొలం కలిపి ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా తల్లికి వందనంకు చెందిన నగదు జమ కాలేదని ఉయ్యాలవాడ మండలం, ఉయ్యాలవాడకు చెందిన టి.రామా నాయుడు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రీసర్వే చేసి ఇంకొకరి పొలాన్ని తొలగించాలని కోరాడు. 221 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు అన్న ప్రసాద వితరణ.




మన గళం బేతంచర్ల : బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి వైద్యశాల నందు సోమవారం మారం షణ్ముఖ పద్మినీ ప్రియ పుట్టినరోజు సందర్భంగా వైద్యశాలకు వచ్చు రోగులకు, గర్భిణీ స్త్రీలకు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూరా మధు సుధాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ మారం విష్ణుమోహన్, వలి భాష ,మనోహర్ ,మహేష్, మాచిరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం, అన్నదాత పథకాలు లబ్ధిదారులకు అందజేయండి

– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

మన గళం, నంద్యాల సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, డెంగ్యూ, పి4 మార్గదర్శి-బంగారు కుటుంబాలపై అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం రెండవ విడత జాబితాను ఈ నెల 10వ తేదిలోపు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ నుండి ఒకటవ తరగతి, ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులనుకూడా జాబితాలో చేర్చి తల్లికి వందనం అందేలా చూడాలన్నారు. అందుకు తల్లి బ్యాంకు ఖాతా, ఆధార్ కు అనుసంధానం అయ్యిందో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. అదే విధంగా మండల పరిధిలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్న గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ దృష్టికి తేవాలన్నారు. అన్నదాతకు సంబంధించి పెండింగ్ ఈనామ్ భూముల వివరాలను తహసీల్దార్, ఆర్డీఓలు సంబంధిత సైట్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. పి4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్ట్నర్ షిప్) సంబంధించి ఆగస్టు 15వ తేదీ నాటికి జిల్లాలో నమోదైన బంగారు కుటుంబాలకు చేయూతను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా మార్గదర్శులుగా నమోదై బంగారు కుటుంబాలకు అవసమైన చేయూతను అందజేయాలన్నారు. వార్త పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారుల నుండి సరైన వివరణ తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలి




మనగళం, కర్నూలు సిటీ: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీనివాస రెడ్డి , నంద్యాల డిసిసి అధ్యక్షుడు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జే లక్ష్మీ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని, ఈ విషయాలను ప్రతి కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాల కోఆర్డినేటర్లు,నాయకులు, కార్యకర్తల సమన్వయంతో గ్రామాలలో పర్యటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని ప్రజలలో నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకం కావాలని శ్రీనివాస్ రెడ్డి గారు సూచించారు. అనంతరం లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు బూత్ కమిటీలను త్వరలో పూర్తి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, నాయకులు ఇస్మాయిల్, గార్లపాటి మద్దిలేటి, తేనె నాగరాజు ఉపాధ్యక్షులు జనార్ధన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, రాజశేఖర్ బీసీ సెల్ ఎం మద్దిలేటి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొదలు గారు పాల్గొన్నారు.

## కోడుమూరులో వైయస్సార్సిపి శ్రేణుల విస్తృత స్థాయి సమావేశం కదలి వచ్చిన వైయస్సార్సిపి కార్యకర్తలు






మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో సోమవారం ఉదయం స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో సోమవారం వైయస్సార్సి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎన్నికల తర్వాత విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ సతీష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీతో చంద్రబాబు జతకట్టి మోసం చేయడం ఆయన నైజం అని ఆరోపించారు చంద్రబాబు నాయుడు చెప్పిన ఈ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదన్నారు. క్యూఆర్ కోడ్ తో ప్రజల ముందుకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను బయటపెట్టాలని వెల్లడించారు ఈ సందర్భంగా మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు టిడిపి నాయకులు మిమ్మల్ని ఇబ్బంది పెడితే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే మిమ్మల్ని అంతకన్నా ఇబ్బంది పడతారని ఆయన అన్నారు మీరు దారి చూపిస్తే ఆ దారి ప్రకారమే మేము నడవాల్సి వస్తుందని ఆయన అన్నారు సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త ఇంటింటికి వెళ్లే కార్యక్రమం చేపట్టాలన్నారు వైయస్సార్సి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ బుక్కు రాజ్యాంగం, బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విధంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనీ గాంధీ, వైయస్సార్సీపి మండల కన్వీనర్ జెడ్పిటిసి ఎంపీపీ కోడుమూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచులు సోషల్ మీడియా అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ నియోజకవర్గ మహాసభల సందర్భంగా కోడుమూరు నూతన కమిటీ ఎన్నిక




మన గళం కోడుమూరు: సిపిఐ పార్టీ నియోజకవర్గ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. కోడుమూరు మండల కార్యదర్శిగా ,బి రాజు మండల సహాయ కార్యదర్శిగా భాస్కర్ కోడుమూరు పట్టణ కార్యదర్శిగా శేష్ కుమార్ యాదవ్ పట్టణ సహాయ కార్యదర్శిగా ఎం చిన్న రాముడు లను సిపిఐజిల్లా పార్టీ కార్యదర్శి బి గిడ్డయ్య జిల్లాసహాయ కార్యదర్శి ఎస్ ముని అప్ప ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆదేశాల మేరకు మండల కమిటీ సభ్యులు 19 మంది తోను పట్టణ కమిటీ సభ్యులు 17 మందితోను నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు బి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి మండల కార్యదర్శి బి రాజు పట్టణ కార్యదర్శి శేషు కుమార్ యాదవ్ మండల సహాయ కార్యదర్శి దుల భాస్కర్ పట్టణ సహాయ కార్యదర్శి ఎం చిన్న రాముడులు మాట్లాడుతూ పార్టీ తమను గుర్తించి ఇచ్చిన ఈ నాయకత్వాన్ని నిరంతరం పార్టీ కొరకు పనిచేసి పార్టీ అభివృద్ధికి, పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ మహాసభల్లో తమను ఎన్నుకున్నందుకు, జిల్లా పార్టీ, నియోజకవర్గ నాయకులకు, అలాగే మండల పార్టీ కార్యకర్తలకు, పట్టణ పార్టీ కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహాసభలకు విచ్చేసిన పార్టీ కార్యకర్తలు, అందరూ నూతనంగా ఎన్నికైన నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు

## ఘనంగా జరిగిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రంలోని వెంకటగిరి, ప్యాలకుర్తి, గోరంట్ల కల్లపరి, ముడుమలగుర్తి, పులకుర్తి, కోడుమూరు టౌన్ లో సోమవారం 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు పులికొండ గోపి మాదిగ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 57వ జన్మదిన పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు,దివ్యాంగులకు పింఛన్లు పెంచడం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేసిన కృషి వెలగట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా కోడుమూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాగేష్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పట్రాళ్ల లక్ష్మణు, రాజు, దేవరాజు, రంగన్న,బతుకన్న, బొజ్జన్న,ప్రకాశం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూలై 9 న అంకాళమ్మ అమ్మవారికి బోనం సమర్పణ



మనగళం శ్రీశైలం : జూలై 9న ఆషాఢమాస మూలా నక్షత్రం సందర్భంగా లోకకల్యాణం కోసం శ్రీశైల మహాక్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి దేవస్థానం తరుపున బోనం సమర్పించబడుతుంది. ఉదయం గం. 9.30 ని.లకు ఈ విశేష కార్యక్రమము జరిపించబడుతుంది. ఈ సందర్భంగా అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి. సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, రోగకారక పరిస్థితులు రాకుండా ఉండాలని, జనులందరికి ఆయురారోగ్యాలు చేకూరాని, అందరికీ సుఖసంతోషాలు కలగాలని బోనం సమర్పించడం జరుగుతోంది. కావున భక్తులందరూ ఈ కార్యక్రమములో పాల్గొని శ్రీస్వామిఅమ్మవార్ల కృపాకటాక్షాలు పొందాలని కోరుతున్నాము.

# సంపాదకీయం

అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా - మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి -(జెనిటికల్లీ మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు-) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

## ఈనెల 9 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపు :

మన గళం, డోన్ ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ అబ్బాస్ ఆధ్వర్యంలో ఈనెల9 తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సిపిఐ సర్కిల్ నుండి ఏఐటీయూసీ ప్రజా సంఘాలతో కలిసి బైక్ ర్యాలీ ప్రారంభమై సేగు టాకీస్ మీదుగా కొండపేట మరియు కొత్త బస్టాండ్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నారాయణ సిపిఐ పట్టణ కార్యదర్శి మోట రాముడు రామ్మోహన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, చేతివృత్తుల సంఘం నాయకులు హమాలి యూనియన్ నాయకులు భాస్కర్ కృష్ణ తదితర కార్మికులు బైక్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అని నినాదాలు ఇవ్వడం జరిగినది.




## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (06.07.2025) శ్రీ డి.వి. ప్రసాదరావు మరియు వారి బృందం, హైదరాబాద్ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, వినాయకకౌత్యం, ఓం నమ:శివాయా, భో... శంభో. శివతాండవం తదితర గీతాలకు కావ్య, హర్షిత, పూర్ణిమ, లలిత, శ్రీనిధి, భారతి, తన్మయి తదితరులు నృత్య ప్రదర్శనను చేయడం జరుగుతోంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా 68 నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

మన గళండోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంలో మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గరక మాదన్న మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు ఉడుత చిరంజీవి ఆధ్వర్యంలో ఈరోజు సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్ గంగన్న, గోటిక శేఖర్, రామలింగం, పసల కర్రెన్న, గంగన్న, నాగన్న కుమారుడు రాము పిలుపుమేరకు జులై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడమైనది. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వజన్మదిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి ఆపాసులు పేలుస్తూ స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మంటి మధు, గొంగటి సోమేశ్, గరకకేశన్న, దర్గా రామచంద్రుడు, తాపల కాటి లక్ష్మ న్న, లొడ్డ చిన్న వెంకటేశ్వర్లు, లొడ్డ తిరుమలేశు, కొసనపల్లి చిన్న మారెప్ప, చాపలక్క కొడుకు సుంకన్న, బలమద్ది,మహిళలు పిల్లలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు,నకిలీ మందులు అమ్మితే కఠిన చర్యలు..

మన గళం అవుకు : నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కోవెలకుంట్ల సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ సోమవారం డీలర్లను హెచ్చరించారు.నంద్యాల జిల్లా అవుకు2 లోని రైతు సేవ కేంద్రంలో అవుకు వ్యవసాయ అధికారి కలి మున్నిసా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల డీలర్ల సమావేశానికి కోవెలకుంట్ల సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డీలర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలర్ ఫెర్టిలైజర్ డిబిటీ మిషన్ ద్వారానే పంపిణీ చేయాలి .విత్తనాలు, పురుగుమందులను కొన్న రైతులకు ఖచ్చితముగా రసీదు ఇవ్వాలి అలాగే స్టాక్ బుక్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయవలసిందిగా తెలిపారు. నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు అమ్మితే షాప్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. సమయం దాటిన పురుగుమందులు ఉంటే వెంటనే తీసివేయాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కలీమున్నీసా మాట్లాడుతూ డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ వద్దకు సమస్యలు తీసుకుని వస్తే పరిష్కరిస్తామని తెలిపారు.




## రక్త దానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి..బీవీ సుబ్బారెడ్డి.

మన గళం బనగానపల్లె : రక్త దానం చేయడం ద్వారా నిండు ప్రాణాలు కాపాడవచ్చని బనగానపల్లె భారతీయ జనతా పార్టీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి సోమవారం అన్నారు. బీవీ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దళిత నాయకులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా రక్త దానం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. మోడీ మెచ్చిన దళిత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ జాతి కై ఎన్నో ఉద్యమములు నిర్వహించిన నేత మంద కృష్ణ మాదిగ అని బీవీ సుబ్బరెడ్డి ఆయనను కొనియాడారు . ఇందులో భాగంగా కోయిలకుంట్ల మండల అధ్యక్షులు లోకేశ్వరెడ్డి, స్పోక్ పర్సన్ వెంకటసుబ్బయ్య ,జిల్లా బీజేపీ కిసాన్ నాయకులు శివరాంరెడ్డి, వడ్డే బాలరాజు, తప్పేట ప్రసాద్, ఏం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు శివనరాయన్, చిన్న ముని కే. సంజన్న, మంద విజయ్ కుమార్, జిల్లా కర్య వర్గ సభ్యులు శ్రీనివాసులు, కొలిమిగుండ్ల దస్తగిరి జిల్లా కార్యదర్శి నడిపి దస్తగిరి మండల అధ్యక్షులు బనగానపల్లె నాయకులు శేఖర్, కృష్ణ వెంకటేశ్వర్లు కంబయ్య, వేణు మధు నారాయణ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## గూడూరులో ఆరవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని గూడూరు పట్టణంలో సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు,6 వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, కోడుమూరు నియోజకవర్గం లోని గూడూరు పట్టణం నందు 7 వ వార్డు, మరియు 11 వ వార్డు నందు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీూా% బొగ్గుల దస్తగిరి కార్యక్రమంలో పాల్గొన్నారు వారు ఇంటింటికి వెళ్లి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ 6 హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ఆగస్టు 15 వ తేదీన మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, గురించి మరియు బిసి కోసం చట్టసభలలో 33% రిజర్వేషన్, కర్నూల్ నగరానికి హైకోర్టు బెంచ్, వంటి వాటితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలకు చెప్పడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ కో ఆప్షన్ నెంబర్ రామాంజనేయులు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించారు. వారి ఇంటికి వెళ్లి వారి భార్యను, వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఈ




సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్నప్రసాదానికి భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (07.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,00,293/- లను శ్రీ బి. రాజేంద్రప్రసాద్ రెడ్డి, యదాద్రి భువనగిరి వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



## జూలై 10న శ్రీ అమ్మవారికి శాకంభరీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం ఆషాఢపౌర్ణమిని పురస్కరించుకొని జూలై 10వ తేదీన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహింపబడనున్నది. ఈ ఉత్సవంలో శ్రీఅమ్మవారి మూలమూర్తిని వివిధ రకాల కూరగాయలతోనూ, ఆకుకూరలతోనూ మరియు పలు రకాల ఫలాలతో విశేషంగా అలంకరించడం జరుగుతుంది. అదేవిధంగా అమ్మవారికి ఉత్సవ సంబంధి విశేషపూజలు జరిపించబడుతాయి. ఇంకా దేవాలయ ప్రాంగణం కూడా పలు రకాల ఆకుకూరలు, కూరగాయాలతో అలంకరించబడుతుంది. ఈ ఉత్సవంలో భాగంగానే శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి, ఆలయప్రాంగణంలోని రాజరాజేశ్వరి దేవికి, గ్రామదేవత అంకాళమ్మకు ప్రత్యేకపూజలు, విశేషంగా శాకాలంకరణ చేయబడుతుంది. ఈ ఉత్సవములో ఆయా రకాల కూరగాయలు, ఆకుకూరలు, పలు రకాల పండ్లు వినియోగించబడుతాయి. ఈ విధంగా అమ్మవారిని శాకాలతో అర్చించడం వలన అతివృష్టి, అనావృష్టి నివారించబడి, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, తపంటలు బాగాపండుతాయని, కరువుకాటకాలు నివారించబడతాయని పురాణాలు చెబుతున్నాయి. కాగా పూర్వం హిరణ్యాక్షుని వంశానికి చెందిన దుర్గముడు అనే రాక్షసుడు తన తపశ్శక్తితో వేదాలను అంతర్ధానం చేశాడు. దాంతో యజ్ఞయాగాదులు నిలిచిపోయాయి. ఈ కారణంగా కరువుకాటకాలతో తీవ్రక్షామం ఏర్పడింది. అప్పుడు మహర్షులందరూ ఆదిపరాశక్తిని గురించి తపస్సు చేశారు. ఆ తపస్సుకు పరాశక్తి ప్రసన్నురాలై లోకరక్షణకోసం దుర్గముడిని సంహరించి, వేదాలను రక్షించి వైదిక కర్మలను పునరుద్ధరింపజేసింది. ఈ సందర్భంలోనే జగన్మాత తన నుండి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు ఫలాలు మొదలైన శాకాలను సృష్టించి. క్షామాన్ని నివారించింది. ఆ విధంగా అవతరించిన ఆ పరాశక్తి స్వరూపమే శాకంభరీదేవి. ఈ కారణంగానే ఆషాఢ పౌర్ణమిరోజున అమ్మవారిని శాకాలతో అలంకరించి ఆర్చించే సంప్రదాయం ఏర్పడింద.

## శ్రీశైల దేవస్థానంలో విస్తృత పరిశీలన



మనగళం శ్రీశైలం : పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా ఈ రోజు సాయంకాలం (06.07.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పలుచోట్ల విస్తృతంగా పర్యటించారు. యాంఫీథియేటర్, గణేశసదనం, హాటకేశ్వరం వద్ద గల యాత్రికుల సదుపాయ కేంద్రం, శిఖరేశ్వరం వద్ద యాత్రికుల సదుపాయ కేంద్రం, శిఖరేశ్వరాలయం మరియు సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారుమాట్లాడుతూ భక్తుల రద్దీ అధికంగా ఉండే శ్రావణమాసం, కార్తికమాసం మొదలైన సమయాలలో భక్తులను అలరించేందుకు యాంఫీథియేటర్ వద్ద ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు. తరువాత గణేశసదన్ లోని కౌంటర్లను, గదులను పరిశీలించారు. గదుల శుచిశుభ్రతపట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వసతివిభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం హాటకేశ్వరం, శిఖరేశ్వరం ఆలయాల వద్ద గల యాత్రికుల సదుపాయ కేంద్రాలను పరిశీలించారు. వీలైనంత త్వరలో వీటిని యాత్రికులకు అందుబాటులోకి తేవాలని రెవెన్యూ విభాగాన్ని ఆదేశించారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుంచి శిఖరేశ్వరం వరకు గల సీసీ రోడ్డుకు ఇరువైపులా మరిన్ని మొక్కలను నాటాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. సుందరీకరణ పనులలో భాగంగా శిఖరేశ్వర ఆలయ పరిసరాలలో అనువైనచోట్ల పచ్చికబయలు ( ల్యాండ్ స్కేపింగ్) ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఇంజనీరింగ్– ఉద్యాన వన విభాగాన్ని ఆదేశించారు. ఇంకా వారు మాట్లాడుతూ శిఖరేశ్వర ఆలయ మెట్లమార్గంలో అవసరమైనచోట్ల మరమ్మతులు చేయాలన్నారు. శిఖరేశ్వర ఆలయం వద్ద గల పుష్కరిణిలోని పూడిక తీస్తూ ఎప్పటికప్పుడు పుష్కరిణి పరిశుభ్రతంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణం పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు చెప్తా చెదారాన్ని తొలగిస్తుండాలన్నారు. తరువాత సి.ఆర్.ఓ కార్యాలయన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న వసతి సదుపాయాలను సమీక్షించారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని కేంద్రవిచారణ కార్యాలయ సిబ్బంది అందిస్తుండాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఎటువంటి ఆలస్యం లేకుండా గదులు, కాటేజీలు ఖాళీ అయిన వెంటనే శుభ్రపరుస్తుండాలని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది భక్తులందరితో మర్యాదపూర్వకంగా మెలుగుతుండాలన్నారు.. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, ఇంఛార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు చంద్రశేఖరశాస్త్రి, వసతి విభాగం పర్యవేక్షకులు బి. శ్రీనివాసులు, రెవెన్యూ విభాగం పర్యవేక్షకులు ఎం. శ్రీనివాసరావు, సంబంధిత సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం



మనగళం శ్రీశైలం : శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తు లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మూడు విడతలుగా పలువురు భక్తులు టికెట్లు పొంది స్వామివారి స్పర్శదర్శనం నిర్వహించు కున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్ని కిటకిటలాడాయి.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 05.07.2025) శ్రీ భరత్కుమార్ మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి ఏకదంతాయా, శివారాధన, భో... శంభో, శంభోశంకర, గంగాధర శంకరా తదితర గీతాలకు ఆశ్రిత, తేజశ్విని, కీర్తిప్రియ, భవ్యశ్రీ తదితరులు నృత్య ప్రదర్శనను చేయడం జరిగింది. అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ పద్మావేంకటేశం మరియు వారి బృందం, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషిక వాహన, శివాష్టకం, తాండవ నృత్యకరం తదితర గీతాలకు శివకేశవ, అక్షరశ్రీ, శశాంక్, వేదాంశి, సహస్ర తదితరులు నృత్య ప్రదర్శనను చేయడం జరుగుతోంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## దేవదేవునికి పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.07.2025) శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

### శ్రీశైల దేవస్థానం అన్నప్రసాదానికి భారీ విరాళం




మనగళం శ్రీశైలం : ఈ రోజు (07.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత ప్రాణదాన ట్రస్ట్ కు విరాళంగా రూ. 5,00,000/–లను శ్రీ లక్ష్మి ప్రసన్న కంట్రాక్టింగ్ ఎల్.ఎల్.పి, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## పార్టీని బలోపేతం చేస్తాం

మనగళం, కర్నూలు సిటీ: జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆలూరు మండల పర్యటనలో భాగంగా ఆలూరు అసెంబ్లీ నుంచి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ గా ఎన్నికైన చిదానందను, ఎన్ ఎం మల్లయ స్వామికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ వారి వారి అనుభవాలను పంచుకున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ జిల్లా కన్వీనర్ సి లోకేష్ కుమార్, ఆలూరు అసెంబ్లీ కన్వీనర్ డి ఎం వెంకట రాముడు, ప్రోగ్రామ్ కో కన్వీనర్లు యువ రాజు, ఉసేనప్ప యాదవ్, బసవ, మండల అధ్యక్షులు బసవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ చిదానంద, ఎన్ ఎం మల్లయ స్వామి, సీనియర్ కార్యకర్తలు రవీంద్ర రావు, విరూపాక్ష రెడ్డి, ఆలూరు అసెంబ్లీ నాయకులు తదితరులు అందరూ పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీ కోడుమూరు ఎంఏఓ రవి ప్రకాష్



మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ సోమవారం తనిఖీ చేశారు. మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర, గణేష్ ఆగ్రో ఎంటర్ప్రైజెస్ శ్రీ విజయలక్ష్మి ఫర్టిలైజర్స్ శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ పాత బస్టాండ్ వారి దుకాణాలలో యూరియా తనిఖీని చేయడం జరిగినది. తనిఖీలు చేసిన ప్రతి దుకాణంలో కూడా యూరియా ఉన్నది. అలాగే ప్రతి రైతు సేవా కేంద్రానికి కావలసిన యూరియా ఉంచడం జరిగిందని, సోమవారం కొన్ని గ్రామాలకి చేరిందని. అన్ని గ్రామాలకు మంగళవారం యూరియా చేరుతున్నందున మన మండలంలో యూరియా కొరత ఎక్కడ కూడా లేదు. రైతులు ఎవరు కూడా ఎక్కువ డబ్బు ఎమ్మార్పీ కన్నా వెచ్చించి కొనరాదని తెలుపుతూ ఏదైనా లింకు కలిపిన యెడల తీసుకోరాదని మండలంలోని రైతులకు తెలియజేశారు. మండలంలో అన్ని ఆర్ఎస్కే లకు కలిపి 220 మెట్రిక్ టన్నులు యూరియా మంగళవారానికి అందుబాటులో ఉండునని తెలియజేశారు కోడుమూరు మండలంలోని రైతులందరూ కూడా స్ప్రేయింగ్ యూరియా కూడా షాపులలో అందుబాటులో ఉన్నందువలన స్ప్రేయింగ్ యూరియాని కూడా ఉపయోగించుకుంటే రక్షణ దిగుబడులు అంటే భూమిలో చల్లిన యూరియా అయిన మొక్కల మీద స్ప్రే చేసిన యూరియా అయినా సమానమైన దిగుబడులు ఇచ్చి స్ప్రేయింగ్ యూరియా చేయడం వలన రైతుకు పెట్టుబడి తగ్గుతుంది కాబట్టి మండలంలోని రైతులు స్ప్రేయింగ్ కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు కోడుమూరు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో యూరియా ఉన్నందున రైతులుఉపయోగించు కొనవలెనని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఎరువుల దుకాణ తనిఖీలలో దుకాణ యజమానులు తులసి రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి పట్నం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి జీఎంలతో సీఎండీ బలరాం త్రైమాసిక ప్రగతిపై సమీక్ష



మన గళం : ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్–జూన్)గాను బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం, రవాణాలో 103 శాతం లక్ష్యాలను సింగరేణి సాధించడంపై ఆ సంస్థ సీఎండీ బలరాం హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏప్రిల్ నుంచి జూన్ వరకు బొగ్గు రవాణా లక్ష్యాన్ని 160 లక్షల టన్నులుగా పెట్టుకున్నామని, 103 శాతంతో 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని బలరాం తెలిపారు. అలాగే ఉత్పత్తి లక్ష్యం 160 టన్నులకుగాను 159.9 లక్షల టన్నులు సాధించినట్టు వెల్లడించారు. సంస్థ పరిధిలోని అన్ని ఏరియాల్లోగల డైరెక్టర్లు, జీఎంలతో సీఎండీ బలరాం శనివారం త్రైమాసిక ప్రగతిపై ఇక్కడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా ఓపెన్ కాస్ట్లల్లో ఉత్పత్తి కుంటుపడకుండా చూడాలని సూచించారు. రాబోయే త్రైమాసికాల్లోనూ లక్ష్యాలను సాధించాలన్న ఆయన.. రక్షణతోకూడిన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు...


మన గళం: దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటి పైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రొనాట్ ఎల్ఎన్జీ, ట్రంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# శ్రీశైల క్షేత్రంలో శ్రావణమాస ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

మనగళం శ్రీశైలం : శ్రావణశుద్ధ పాడ్యమి, జూలై 25 నుంచి వరకు శ్రావణ మాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఆగస్టు 24తో ఈ మాసోత్సవాలు ముగుస్తాయి. ఈ మాసోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఈ రోజు (07.07.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరిపాలనా కార్యాలయములోని సమావేశమందిరములో నిర్వహించబడిన ఈ సమీక్షలో అర్చకస్వాములు, వేదపండితులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశములో ఆయా విభాగాల వారిగా చేపట్టవలసిన చర్యల గురించి కార్యనిర్వహణాధికారి వారు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ శ్రావణమాసములో ముఖ్యంగా శ్రావణ సోమవారాలు, శ్రావణపౌర్ణమి, వరలక్ష్మీవ్రతం, శుద్ధ మరియు బహుళ ఏకాదశి రోజులు, శ్రావణమాసశివరాత్రి మరియు ప్రభుత్వ సెలవురోజులలో అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి సందర్శించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తారన్నారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల వారు కూడా ముందస్తుగా ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. ముఖ్యంగా భక్తులందరికీ కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆలయ విభాగాన్ని ఆదేశించారు.





రద్దీరోజులలో ఆర్జిత అభిషేకాలు నిలుపుదల:

భక్తుల రద్దీ కారణంగా శ్రావణశనివారాలు, శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమవారాలు, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో ( మొత్తం 16 రోజులపాటు) గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.

నిర్దిష్టవేళలో స్పర్శదర్శనాలు

శ్రావణమాసం రద్దీ రోజులలో రోజుకు మూడు పర్యాయాలు స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ఈ స్పర్శదర్శన టికెట్లను ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే దేవస్థానం వెబ్సైట్ అదేవిధంగా ఆగస్టు 15 నుంచి 18 వరకకు స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడుతుంది. ఈ రోజులలో పూర్తిగా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. సర్వదర్శనం భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు నిర్దిష్టవేళలో మాత్రమే ఈ స్పర్శదర్శనం కల్పించడుతోంది. మిగతా సాధారణ రోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, కుంకుమార్చనలు యథావిధిగా కొనసాగుతాయి. భక్తులు వివిధ ఆర్జితసేవాటికెట్లను ఆన్లైన్ ద్వారానే పొందవలసివుంటుంది. ఈటికెట్లను కూడా లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా భక్తులు పొందవచ్చు.

ఆలయ వేళలు

ప్రస్తుతం అమలులో ఉన్న విధంగానే ప్రతీరోజు వేకువజామున గం.3,00లకే ఆలయద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతకాలపూజలు జరిపించబడుతాయి. ఉభయదేవాలయాలలో గం.4.30 నుంచి మహామంగళహారతులు ప్రారంభించ బడుతాయి. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా గం.4.30లకే భక్తులను దర్శనాలకు అనుమతించడం జరగుతుంది. సాయంత్రం గం. 4.00ల వరకు సర్వదర్శనం కొనసాగించబడుతాయి.తిరిగి సాయంకాలం గం.4,00 నుంచి ఆలయశుద్ధి కార్యక్రమం నిర్వహించి మంగళ వాయిద్యాలు, ప్రదోషకాలపూజలు, సుసాంధ్యం తరువాత గం.5,30ల నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయి. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా సాయంకాలం గం. 5.30ల నుంచే రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు శ్రావణమాసంలో భక్తుల సౌకర్యార్థమై రెండు పర్యాయములు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు జరిపించబడుతాయి. ఈ ఉచిత వరలక్ష్మీ వ్రతంలో ఒక్కొక్క పర్యాయంలో 1600 మందికి అవకాశం కల్పించబడుతుంది. రెండవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా 750 నుంది చెంచు ముత్తైదవులకు అవకాశం కల్పించబడుతుంది. సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిపించుకునే భక్తులందరికీ ప్రసాదాలతో పాటు చీర మరియు రవిక వస్త్రం, గాజులు, పసుపుకుంకుమలు, కైలాసకంకణాలు, శ్రీశైలప్రభ మాసపత్రిక, వృక్షప్రసాదంగా దేవతా వృక్షం కూడా అందజేయబడుతాయి. వ్రతకర్తలకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించడంతో అన్నప్రసాదవితరణ భవనములో భోజన ప్రసాదం అందజేయబడుతుంది. వ్రతకర్తలకు అలంకార దర్శనమునకు మాత్రమే అనుమతించబడును.

పరోక్షసేవగా వరలక్ష్మీ వ్రతము :

భక్తుల సౌకర్యార్థమై పరోక్ష ఆర్జితసేవగా వరలక్ష్మీవ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని దేవస్థానం కల్పించింది. ఈ పరోక్షసేవకు రూ.1,116-00లను రుసుముగా నిర్ణయించడం జరిగింది. పరోక్షసేవగా జరిపించుకున్న భక్తులకు కుంకుమ, విభూతి, కలకండ ప్రసాదం, అక్షితలతో పాటు అమ్మవారి ప్రసాదంగా చీర, రవిక వస్త్రమును పోస్టు ద్వారా పంపడం జరుగుతుంది. దేవస్థానం వెబ్ సైట్ ద్వారా భక్తులు పరోక్షసేవలను నమోదు చేసుకోవలసివుంటుంది. కాగా సమావేశంలో కార్యనిర్వహణాధికారి ఏర్పాట్లకు సంబంధించి ఆయా విభాగాల వారిగా పలు ఆదేశాలు జారీ చేశారు. క్యూలైన్లలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం భక్తులందరికీ కూడా ఎప్పటికప్పుడు మంచినీరు, అల్పాహారం మరియు బిస్కెట్లను అందజేయాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా భక్తుల రద్దీకనుగుణంగా అన్నదానమందిరంలో అన్నప్రసాదవితరణను, సాయంకాలం అల్పాహారాన్ని ఏర్పాటు చేయాలని అన్నదాన విభాగాన్ని ఆదేశించారు. అన్నప్రసాదవితరణలో వండిన వంటకాలన్నీ ప్రతి భక్తుడికి అందాలన్నారు. అన్నప్రసాదం స్వీకరించే భక్తుడికి కూడా ప్రతీ వంటకం అందాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు లడ్డూప్రసాదాలను తయారు చేసి అందుబాటులో ఉంచాలని ప్రసాదాల విభాగాన్ని ఆదేశించారు. భక్తులు లడ్డూ ప్రసాదాల కోసం అధికసమయం వేచివుండకుండా త్వరితంగా లడ్డూ ప్రసాదాలను అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రద్దీరోజులలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ శాఖ వారి సహకారాన్ని పొందాలని సూచించారు. భక్తులరద్దీ దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు.

అఖండ శివనామ భజనలు:

లోక కల్యాణం కోసం శ్రావణమాసమంతా శ్రావణశుద్ధ పాడ్యమి (25.07.2025) నుండి బాద్రపదశుద్ధ పాడ్యమి (24.08.2025) వరకు ఆఖండ చతుస్సషహా శివభజనలు జరిపించబడుతాయి. ఈ అఖండ భజనలలో మొత్తం 7 భజన బృందాలకు అవకాశం కల్పించబడింది. ఒక్కొక్క భజన బృందంలో 45 మంది పాల్గొనే అవకాశం కల్పించబడింది.

## ఆర్బీఐ గోల్డ్ లోన్ నూతన మార్గదర్శకాలు విడుదల




మనగళం : అత్యవసర సమయాల్లో అందరికీ గుర్తొచ్చేవి గోల్డ్ లోన్సే. వైద్యం, విద్య, వ్యాపారం, వ్యవసాయం ఇలా చెప్పుకుంటూపోతే మన ప్రతీ నగదు అవసరాలు వేగంగా తీరే మార్గం ఒక్క బంగారం తనఖా రుణాల ద్వారానే ఉంటుందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. పైగా పసిడి తాకట్టుపై ఇచ్చే ఈ రుణాలు సెక్యూర్డ్ లోన్స్. కాబట్టి రుణదాత (బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు)లూ వీటికి అమితాసక్తినే కనబరుస్తూంటారు. అయితే ఈ బిజినెస్‌లో అవకతవకలకు వీలుందన్నదానిపై దృష్టిపెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. ఇటీవల నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ నిబంధనల్ని గోల్డ్ లోన్ తీసుకోవాలనుకునే ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.

బుల్లెట్ రీపేమెంట్ పథకాల్లో చెల్లింపుల కోసం ఉండే గరిష్ఠ కాలపరిమితి 12 నెలలకు పరిమితం. 36 నెలలదాకే ఈఎంఐ ఆధారిత రుణాల కాలపరిమితి. మునుపు గోల్డ్ లోన్స్ ఏటా రెన్యువల్ చేసుకునే వీలుండేది. ఇప్పుడది లేదు. బ్యాంకుల ద్వారా తీసుకునే రుణం రూ.2.5 లక్షలలోపే ఉంటే.. తనఖా పెట్టిన బంగారం మార్కెట్ విలువలో 85 శాతం రుణంగా వస్తుంది. బ్యాంకిగేతర ఆర్థిక సంస్థలు, స్మాల్ బ్యాంకుల్లో ఇది 88 శాతంగా ఉన్నది. అల్పాదాయ, గ్రామీణ రుణగ్రహీతలకు ఊరటనిచ్చేలా రూ.2.5 లక్షలలోపు రుణాలకు ఆదాయ మదింపు, క్రెడిట్ స్కోర్ తనిఖీలు లేవు. బంగారు నగలైతే కిలోదాకా, బంగారు నాణేలైతే 50 గ్రాములదాకా, వెండి ఆభరణాలైతే 10 కిలోలదాకా, వెండి నాణేలైతే 500 గ్రాములదాకా తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవచ్చు. రుణం తీర్చేసిన రోజే తనఖా పెట్టిన బంగారం, వెండిని రుణగ్రహీతలకు రుణదాతలు ఇచ్చేయాలి. ఇక 7 పనిదినాలు దాటినా ఏ కారణంచేతనైనా ఇవ్వకపోతే రోజుకు రూ.5,000 నష్టపరిహారాన్ని రుణగ్రహీతలకు చెల్లించాలి. తాకట్టు పెట్టిన బంగారం, వెండి పోయినా, డ్యామేజీ అయినా రుణగ్రహీతలకు పూర్తిస్థాయిలో రుణదాతలే ఇవ్వాల్సి ఉంటుంది. రుణం తీర్చకపోతే తనఖా పెట్టిన వాటిని వేలం వేసే ముందు తప్పకుండా రుణగ్రహీతలకు రుణదాతలు నోటీసు ద్వారా తెలియజేయాలి. వేలంలో కనీస ధరను బంగారం, వెండి మార్కెట్ విలువలో 90 శాతంగా నిర్ణయించాలి. వేలం వేయగా మిగిలిన బంగారం, వెండిని రుణగ్రహీతలకు రుణదాతలు వారం రోజుల్లో తిరిగి అప్పగించాలి.

## మార్కెట్లో అక్రమాలను సహించం

మనగళం : స్టాక్ మార్కెట్లో అక్రమాలను ఏ మాత్రం సహించబోమని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. తమతో పాటు ఎక్స్ఛేంజీలు కూడా మార్కెట్‌పై నిఘా పెంచాయన్నారు. శనివారం బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడు తూ.. ఆయన వ్యాఖ్యలు చేశారు. డెరివేటివ్ ట్రేడింగ్‌లో అక్రమ పద్ధతుల్లో రూ.వేల కోట్లు ఆర్జించిన అమెరికా ట్రేడింగ్ కంపెనీ జేన్ స్ట్రీట్ గ్రూప్‌ను సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధిస్తూ సెబీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సెబీ చైర్మన్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐ) కూడా జేన్ స్ట్రీట్ తరహాలో మార్కెట్‌ను కొల్లగొట్టే తరహా ట్రేడింగ్ వ్యూహాలను అనుసరించారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. "మార్కెట్లో ఎలాం టి అక్రమాలనూ సహించేది లేదని మాత్రం నేను చెప్పగలను" అని పాండే అన్నారు

## శరీరంలో హార్మోన్ల అసమతుల్యత సంభవిస్తుందా..



మనగళం : శరీరం అన్ని విధులలో హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జీవితం, జీవనశైలిని మెరుగుపరచడంలో హార్మోన్లు చాలా సహాయపడతాయి. కానీ బిజీగా, తీవ్రమైన జీవితంలో, మానసిక లేదా భావోద్వేగ సమస్యల కారణంగా, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.అంతే కాకుండా పరిస్థితులు, పర్యావరణం కూడా హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఇది మానసిక మార్పుల వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆధునిక శాస్త్రం శరీరంలో వివిధ విధులను నిర్వర్తించే 50 కంటే ఎక్కువ రకాల హార్మోన్లను గుర్తించింది. ఈ హార్మోన్ల స్థాయి ఎక్కువగా పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫిట్‌నెస్ గురు, సంపూర్ణ నిపుణుడు మిక్కీ మెహతా హార్మోన్ల అసమతుల్యత దశలు, దాని లక్షణాలు, తలెత్తే సమస్యను తగ్గించే మార్గాలను తెలియజేస్తున్నారు. కౌమారదశ, గర్భధారణ, పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల అసమతుల్యత సర్వసాధారణం. కాలక్రమేణా ఈ అసమతుల్యత అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యుక్తవయస్సులో సాధారణంగా శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ముఖం పై మొటిమలు ఏర్పడతాయి. ఈ సమస్యకు ఇది మొదటి సంకేతం. అలాగే చిరాకు, మూడ్ బ్యాడ్, ఏకాగ్రత లేకపోవడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళల్లో పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ డిజార్డర్, ఇతర వ్యాధులకు దారితీయవచ్చు. పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో మహిళలు వేగంగా బరువు తగ్గడం లేదా పెరగడం వంటి సమస్యను ఎదుర్కొంటారు. దీనితో పాటు నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, అలసట, అధిక చెమట, చేతులు జలదరింపు, థైరాయిడ్ గ్రంధి పనిచేయకపోవడం, కొలెస్ట్రాల్ పెరుగుదల వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలతో పాటు, ఆందోళన, నిరాశ కూడా సంభవిస్తాయి. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ప్రతి వ్యక్తి వివిధ సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ అసమతుల్యత జీవక్రియ కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. హైపోథైరాయిడిజమ్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా మధుమేహం కూడా రావచ్చు. శరీరంలోని జీవక్రియ రేటు మందగించడం, కొవ్వు సులభంగా శక్తిగా మారకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఊబకాయం ఏర్పడుతుంది. దీని వల్ల కొవ్వు పేరుకుపోయి బరువు పెరుగుతుంది. ఇది ఊబకాయం సమస్యను సృష్టిస్తుంది.

## ఈ ఆహార పదార్థాలతో హీట్ స్ట్రోక్ నుంచి తప్పించుకోవచ్చు..

మనగళం : ఢిల్లీతో సహా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 46-47 డిగ్రీలకు చేరుకుంది. ఇలాంటి సమయంలో శరీరం చల్లగా హైడ్రేటెడ్ గా ఉండాలంటే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. %జణజ% ప్రకారం ఒకరు హీట్ స్ట్రోక్‌కు గురైనప్పుడు, శరీర ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎలక్ట్రోలైట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేసవిలో కొన్ని ఆహారపదార్థాలు తినడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకోవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. పెరుగు, పుచ్చకాయ వంటి అనేక ఆహార పదార్థాలు మంచి హైడ్రేషన్ స్థాయిని కలిగి ఉంటాయి. అంతే కాదు వీటిలో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి.



పుచ్చకాయ..పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన పుచ్చకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిని పెంచేందుకు దీన్ని తినవచ్చు. పుచ్చకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. సహజంగా తీపి పుచ్చకాయ వేసవిలో మనల్ని ఎనర్జిటిక్‌గా ఉంచుతుంది. పుచ్చకాయను కోసి తినడమే కాకుండా, మీరు దాని నుండి రిఫ్రెష్ డ్రింక్ కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే నిమ్మ, పుదీనా వంటి కూలింగ్ ఏజెంట్లను డ్రింక్ లో చేర్చి ఆరోగ్యంగా ఉండండి.

దోసకాయ.. సాధారణంగా సలాడ్‌లో తినే దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. హైడ్రేటింగ్ లక్షణాలతో పాటు, ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. అందువల్ల, దీన్ని తినడం ద్వారా మీరు అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇందులో విటమిన్ సి ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దోసకాయ సలాడ్ కాకుండా, మీరు దాని రైటా, శాండ్‌విచ్, డిటాక్స్ వాటర్ కూడా తాగవచ్చు. కొబ్బరి నీరు.. ఎలక్ట్రోలైట్స్ ఉత్తమ మూలం, కొబ్బరి నీరు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు, పోషకాల లోపాన్ని తీరుస్తుంది. ఇది తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఈ వేసవిలో తాగడం వల్ల మీరు డీహైడ్రేషన్‌ను నివారించడమే కాకుండా మీ చర్మం మెరుస్తుంది. కొబ్బరినీళ్లు తాగడమే కాకుండా అందులో విత్తనాలను నానబెట్టి స్మూతీని తినవచ్చు.

పుల్లని పండ్లు.. వేసవిలో రోగ నిరోధక శక్తిని పటిష్టంగా ఉంచుకోవాలంటే విటమిన్ సి సరైన మోతాదులో తీసుకోవాలి. కివి, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు వంటివి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉన్నందున వ్యాధుల వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. కివీని నేరుగా తినడమే కాకుండా, దాని రసం కూడా తాగవచ్చు. అంతే కాదు లెమన్ వాటర్ వేసవిలో బెస్ట్ డ్రింక్. పెరుగు.. ప్రోటీన్, ప్రోబయోటిక్స్, కాల్షియం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలకు మూలం పెరుగు. మన జీర్ణవ్యవస్థను బలంగా ఉంచడానికి ఇది పనిచేస్తుంది. వేసవిలో మీ జీర్ణక్రియ సరిగ్గా ఉంటే, మీకు వ్యాధుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. లంచ్‌లో తప్పనిసరిగా ఒక గిన్నె పెరుగు తినాలని డైటీషియన్లు చెబుతున్నారు.

## ఘనంగా...డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి,
# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలు

మన గళం, కర్నూలు నరసింహారెడ్డి నగర్ : కర్నూలు నగరంలో నరసింహారెడ్డి నగర్ లోని హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జూలై జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భాజపా రాష్ట కార్యవర్గ సభ్యుడు నగురూరు రాఘవేంద్ర మాట్లాడుతూ విశ్వ విద్యాలయం మాజీ కులపతిగా ,మాజీ కేంద్రమంత్రి గా ఆయన సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారన్నారు. ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడుగా 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారన్నారు. హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ను స్థాపించి భారతదేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం





పొందారన్నారు. నాడు కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కోల్కత్త లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించారన్నారు. కోడుమూరు అసెంబ్లీ కర్నూలు రూరల్ మండలం బాలజినగర్ బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నేత వేల్పులగోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా ముఖర్జీ పనిచేశారన్నారు. 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబరు 21:1951న జనసంఘ్ పార్టీని స్థాపించారన్నారు. అలాగే ఓకే రోజు ఇద్దరు మహా నుభావులు ముఖర్జీ, జయంతి,బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కూడ ఉండడంతో ఇద్దరు మహానుభావుల కు నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కోటియాదవ్, బెస్త ఈరన్న, జయశ్రీ ,కిరణ్ ,రాజు, శివ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాక్షి 'పసిడి' పంచ్..
## రజతంతో మెరిసిన మీనాక్షి, పూజ



మన గళం, యూత్ వరల్డ్ ఛాంపియన్ సాక్షి విశ్వ వేదికపై మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. అస్తానా వేదకగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో యొస్లినే పెరెజ్(అమెరికా) మట్టికరిపించిన 24 ఏళ్ల సాక్షి దేశానికి తొలి పసిడి అందించింది. అయితే.. మరో ముగ్గురు బాక్సర్లు మాత్రం నిరాశపరిచారు. మీనాక్షి(48 కిలోలు), పూజా రాణి(80 కిలోలు), జుగ్నూ(85 కిలోలు)లు రజతంతో సరిపెట్టుకున్నారు. బ్రెజిల్ వేదికగా జరిగిన మొదటి వరల్డ్ బాక్సింగ్ కప్ ఎడిషన్‌లో ఒకే ఒక పసిడి, రజతంతో తిరిగొచ్చింది భారత బృందం. కానీ, ఈసారి మాత్రం మన బాక్సర్లు అమితంగా రాణించి 11 పతకాలు ఖాయం చేశారు. 54 కిలోల విభాగంలో వరుసగా ప్రత్యర్థులను చిత్తు చేసిన సాక్షి పసిడి పోరులో యొస్లినే పెరెజ్‌పై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడింది. పదునైన పంచ్‌లతో అమెరికా బాక్సర్‌ను ఓడించి పసిడి పతకంతో దేశం గర్వపడేలా చేసింది సాక్షి.

## ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో హర్విందర్ సింగ్ డబుల్ ధమాకా..

మన గళం, ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ హర్విందర్ సింగ్ డబుల్ ధమాకాతో అదరగొట్టాడు. పోటీల చివరి రోజు ఏకంగా మూడు స్వర్ణాలతో భారత్‌ను పట్టికలో రెండో స్థానంలో నిలిపాడు. వ్యక్తిగత రికర్వ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో మాజీ వరల్డ్ నంబర్ 1 అయిన హర్విందర్ రాణించడంతో ఈసారి భారత్ మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్యాలు గెలుపొందింది. ఆతిథ్య చైనా అగ్రస్థానంతో టోర్నీని ముగించింది. ఆదివారం పురుషుల రికర్వ్ ఫైనల్లో హర్వింద్ చైనా ఆర్చర్‌కు చెక్ పెట్టాడు. అనంతరం రికర్వ్ మిక్స్‌డ్ పోటీలో హర్విందర్, భావనా జోడీ చైనా జంటను ఓడించి పసిడి పతకం సాధించింది. థాయ్‌లాండ్ ఆర్చర్ హనెరచాయ్ నెట్‌సిరీని రెండో స్థానానికి పరిమితం చేసిన హర్విందర్ మూడో గోల్డ్ ఖాతాలో వేసుకున్నాడు.



## చరిత్ర సృష్టించిన కెన్యా అథ్లెట్
## 13 నిమిషాల్లోనే 5 వేల మీటర్లు...

మన గళం, ట్రాక్ మీద తన ఆధిపత్యాన్ని చాటిన కెన్యా అథ్లెట్ బియాట్రిక్ చెబెట్ చరిత్ర సృష్టించింది. 5 వేల మీటర్ల పరుగును కేవలం 13 నిమిషాల్లోనే పూర్తి చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది. పారిస్ ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలతో మెరిసిన ఆమె ఈసారి 5 వేల మీటర్ల పరుగును కేవలం 13 నిమిషాల్లోనే పూర్తి చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది. అమెరికాలోని యుగెనేలో శనివారం జరిగిన ప్రొఫెంటెన్ క్లాసిక్ లో చెబెట్ చిరుతలా దౌడు తీసింది. ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురి చేస్తూ గమ్యస్థానం వైపు దూసుకెళ్లిన ఆమె 13 నిమిషాల 58.06 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుంది. సంచలన వేగంతో పరుగు తీసిన చెబెట్ ఇథియోపియా రన్నర్ గుడాఫ్ సెగే పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేసింది. రెండేళ్ల క్రితం ఇదే వేదికపై గుడాఫ్ 14:00.21 టైమింగ్‌తో 5 వేల మీటర్ల పరుగును పూర్తి చేసింది.

## 'హరి హర వీర మల్లు' గెస్ట్‌లు వీర...




మన గళం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ నెల జులై 24న దేశవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు. ఇక చిత్ర విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. అయితే ఇప్పటివరకు పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్లను భారీ స్థాయిలో నిర్వహించాలని మేకర్స్ సీరియస్‌గా ప్లాన్ చేస్తున్నారు. జులై 17న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరుకానున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమానికి యోగితో పాటు రాష్ట్ర మంత్రులు, భోజ్‌పురి సినీ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తర భారతంలో సినిమాపై హైప్ క్రియేట్ చేయాలని యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని తర్వాత జూలై 19న తిరుపతిలో మరో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు మరికొంతమంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. హరిహర వీరమల్లు చిత్రానికి జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహించగా, కథ నిర్మాణంలో జ్యోతి కృష్ణ కూడా భాగంగా ఉన్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. దయాకర్ రావు మరియు ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'హరి హర వీర మల్లు' చిత్రం సాంఘిక సందేశంతో పాటు చారిత్రక నేపథ్యాన్ని మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# తెలుగులో తమిళం 'డీఎన్ఏ' మూవీ

తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్ఏ' మూవీ తెలుగులో 'మై బేబీ' పేరుతో ఈ నెల 11న విడుదల కానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి ఈ 'మై బేబీ'ని కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు. అథర్వ మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి నెల్సన్ వెంకటేసన్ దర్శకుడు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందిన భావోద్వేగపూరిత కథాంశమిదని మేకర్స్ చెబుతున్నారు. ఎస్.కె.పిక్చర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది.







# దీపికా పదుకొణే రేర్ రికార్డ్

మన గళం, దీపికా పదుకొణే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించడమే కాదు.... అంతర్జాతీయంగానూ ఖ్యాతిని గడిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే సైతం ప్రియాంక చోప్రా మాదిరి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలను సంపాదించుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న దీపికా పదుకొణే కు ఏ భారతీయ నటికి దక్కని గౌరవం లభించింది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026 కు దీపిక ఎంపికయ్యింది. ఈ విషయాన్ని హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాలో డెమి మూర్, ఎమిలీ బ్లంట్, రాచెల్ మెక్ ఆడమ్స్, స్టాన్లీ టక్కీ లాంటి హాలీవుడ్ ఆర్టిస్టులతో పాటు దీపికా పదుకొణే పేరు కూడా ఉండటం ఆమె అభిమానులను ఆనంద డోలికల్లో ముంచెత్తేలా చేసింది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026 కింద 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయగా, అందులో దీపికా పదుకొణే కూ చోటు దక్కింది. వినోద రంగంలో విశేషమైన కృషి చేసిన సందర్భంలో వీరిని ఎంపిక చేసినట్టు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. ఇప్పటికే దీపికా పదుకొణే 2018లో టైమ్స్ మేగజైన్ రిలీజ్ చేసిన 100 మోస్ట్ ఇన్ ఫ్లుయెన్షియల్ పీపుల్ జాబితాలో ఉంది. అలానే 2022లో ఫిఫా వరల్డ్ కప్ ను ఆవిష్కరించి యావత్ ప్రపంచ క్రీడాభిమానుల దృష్టిలోనూ దీపికా పడింది. 2023లో దీపికా పదుకొణే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో 'ఆర్ఆర్ఆర్' మూవీలోని నాటు నాటు సాంగ్ ను ఆడియెన్స్ కు పరిచయం చేసింది. ఇక సినిమాల విషయానికి వస్తే... మొదటిసారి తెలుగులో 'కల్కి 2898 ఎ.డి'లో చేసిన దీపికా దాని సీక్వెల్ లోనూ నటిస్తోంది. అలానే అల్లు అర్జున్, అట్లీ కాంబోలో తెరకెక్కబోతున్న యాక్షన్ మూవీలో దీపికా హీరోయిన్ గా నటిస్తోంది.



## ఎప్పుడూ నా వెంటే ఉన్నారు.. : సమంత

మన గళం, సమంత తానా సభలకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అభిమానులు చూపించిన ప్రేమ పట్ల భావోద్వేగానికి లోనయ్యారు. "నేను ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. మీరంతా నాకంటూ కొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు సమంత. ఆమె 'తానా' సభలకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అభిమానులు చూపించిన ప్రేమ పట్ల భావోద్వేగానికి లోనయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా , మీలో ఒకరిగా చూస్తున్నారు. నాపై ఎంతో ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ తల వంచి నమస్కారం చేశారు. సినీ కెరీర్ గురించి చెబుతూ "నటనా జీవితం ఎంతో బావుంది. నటిగా మంచి స్థానంలో ఉన్నాను. ఇప్పుడు నిర్మాతగా కూడా కెరీర్ ప్రారంభించా. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను మొదలుపెట్టా. 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో ఆదరించారు, ప్రశంసల వర్షం కురిపించారు. మంచి సక్సెస్ అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఏదైనా తప్పు చేసినా.. మీరు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు.





Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310